

చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

స్వచ్ఛతకు సహకరించండి: కమిషనర్

హయత్‌నగర్, సెప్టెంబర్ 19(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలు స్వచ్ఛత పాటించాలని మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చెత్తను చెత్త తరలించే ఆటోకు వేయాలని కోరారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయని అన్నారు. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాల గురించి శానిటేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్‌ఓ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.


క్యాండర్ ప్రైన్ హైస్కూల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కొనసాగుతున్న స్వచ్ఛత సేవ కార్యక్రమాలు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలో స్వచ్ఛత సేవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం తట్టిఅన్నారం ప్రభుత్వ పాఠశాల, లక్ష్మారెడ్డి పాలెంలోని క్యాండర్ ప్రైన్ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత సేవపై ప్రతిజ్ఞ, మానవహారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి ఉపాధ్యాయులు, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.


వ్యర్థాలు చేరవేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

న్యూ సమతాపురికాలనీలో కార్పొరేటర్ పర్యటన

కొత్తపేట, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): కొత్తపేట న్యూ సమతాపురికాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కాలనీలో పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఎగువ కాలనీల వరదనీరు న్యూ సమతాపురికాలనీలోని 5,4 అంతర్గత దారులను తరచూ ముంచెత్తుతున్నాయని కాలనీ ప్రతినిధులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కాలనీ కార్యదర్శి శ్రీనాథరావు, డాక్టర్ భవ్య తదితరులు ఉన్నారు.


సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సుజాతానాయక్

సీసీ రహదారి పనులకు శంకుస్థాపన

చంపాపేట, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): సీసీ రహదారి నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని కార్పొరేటర్ సుజాతానాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని భాగ్యనగర్‌కాలనీ ఫేజ్-1లో రూ.21లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులు, ద్వారకా తిరుమలనగర్‌కాలనీ నుంచి పిండి నారాయణ రెడ్డికాలనీ వరకు రూ.89లక్షలతో చేపట్టనున్న ట్రంక్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో కాలనీలు, బస్తీలలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకరావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగ్యనగర్‌కాలనీ ఫేజ్-1 అధ్యక్షుడు జంగారెడ్డి, నార్త్ ఎక్స్‌టెన్షన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఆయా కాలనీల ప్రతినిధులు రఘుమారెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్‌యాదవ్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మమత మల్లేష్‌గౌడ్, రేణుక పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ కృష్ణారెడ్డి, కాలనీవాసులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్థానిక కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వార్డులోని స్వగృహ కాలనీలో రూ. 14లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లలో వార్డులో వివిధ అభివృద్ధి పనుల కోసం కోట్ల రూపాయల నిధులను కేటాయించినట్లు తెలిపారు. వార్డులో ప్రధాన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు మంగరాజు, ప్రవీణ్‌రెడ్డి, లింగారెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, కాశీ, సతీష్, అశోక్, ముత్యాల్‌రావు, కాంట్రాక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: శ్వేత


పోషకాహారం ప్రదర్శనను తిలకిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత

సైదాబాద్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): తల్లిబిడ్డలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేత అన్నారు. శుక్రవారం సాయినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌పై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పౌష్టికాహారంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మిని, సుజాత, రూప, అపర్ణ, సహాయకురాలు సక్కుబాయి, గర్భిణులు, బాలింతలు, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

- సమస్యలపై వినతిపత్రం అందజేసిన స్థానికులు

సరూర్‌నగర్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో కొత్తగా చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి శంకుస్థాపన చేశారు. 29వ డివిజన్‌లోని వెంకటాద్రినివాస్, గాంధీనగర్‌లో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ పెద్దబావి శోభాఆనంద్‌రెడ్డితో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై వారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పాలకవర్గం పదవీకాలం ముగిసేలోగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, ఏఈఈ సాయిరామ్, స్థానిక నాయకులు పెద్దబావి మహేందర్‌రెడ్డి, బాబు, నయనాచారి పాల్గొన్నారు.

కుర్మల్‌గూడలో సీసీ రోడ్డు పనులు..

కుర్మల్‌గూడ 10వ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ బి.రోహిణీరమేశ్‌ముదిరాజ్‌తో కలిసి మేయర్ పారిజాతారెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమంపై ప్రధాన దృష్టి సారించిందని ఈ సందర్భంగా మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఈ వినీల్‌గౌడ్, నాయకులు బి.మధు, ఆనంద్‌రెడ్డి, జంపయ్య, హరి పాల్గొన్నారు.

గుర్రంగూడలో రోడ్డు పనుల పరిశీలన

గుర్రంగూడ 6,7 డివిజన్లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం కౌన్సిల్ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డితో కలిసి మేయర్ పారిజాతానర్సింహారెడ్డి పరిశీలించారు. రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేటర్ పి.సుదర్శన్‌రెడ్డి, మునిసిపల్ డీఈఈ యాదయ్య, ఏఈఈ సాయిరామ్, స్థానిక నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, ఐలమ్మ, గడ్డం లింగారెడ్డి, బాబు, స్థానిక కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.


స్థానిక సమస్యలపై మేయర్ పారిజాత, కార్పొరేటర్ శోభకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఈ పథకం ప్రవేశపెట్టారని, దీని ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. మేయర్ పారిజాతారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటున్నదని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘు, బాలాపూర్ తహసీల్దార్ ఇందిర, నాయబ్ తహసీల్దార్ మణిపాల్‌రెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు శ్రీనివాస్‌రెడ్డి, శోభాఆనంద్‌రెడ్డి, లలితాకృష్ణ, దీపికాశేఖర్‌రెడ్డి, రోహిణీరమేశ్‌ముదిరాజ్, స్వప్నాజంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శివకుమార్, మమతాకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు జి.రఘునందన్‌చారి, మర్రి జగన్‌మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, మేయర్ పారిజాతారెడ్డి, డిప్యూటీ మేయర్ శేఖర్

ఓటరు జాబితాపై అఖిల పక్ష సమావేశం

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని 14 గ్రామాల పంచాయతీ ఓటరు జాబితాపై శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి అఖిలపక్ష నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమాశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు పలువురు నేతలు పాల్గొని ఓటరు జాబితాపై పలు సందేహాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా లిస్ట్‌లో చనిపోయిన వారి ఓటు తీసివేయకపోవడం, స్థానికంగా నివాసం లేని ఓట్లు, వివాహం అయిన యువతి ఓటు ఇక్కడ తొలగించకపోవడం, రెండు ఓట్లు ఉండడం, వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న ఓట్లు తొలగించాలని అఖిలపక్షం నేతలు అధికారులను కోరారు. వార్డుకు సంబంధించిన ఓట్లు అదే వార్డులో వచ్చేలా జాబితాను రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. సూచనలు స్వీకరించిన అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాపై మరోసారి విచారణ చేస్తామన్నారు. ఇంటింటికీ తిరిగి సర్వే చేసిన అనంతరం ఫైనల్ జాబితాను అందజేస్తామన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అఖిల పక్షం నేతలు బండిగారివి విష్ణుగౌడ్, కొత్త ప్రభాకర్‌గౌడ్, మేడిపల్లి నర్సింహగౌడ్, గోవర్ధన్‌గౌడ్, కొండల్‌గౌడ్, సంజీవరెడ్డి, రమేష్, వెంకటేష్, రామకృష్ణ, కుమార్‌గౌడ్, శ్రావణ్‌చారి పాల్గొన్నారు.


తహసీల్దార్, ఎంపీడీవోకు ఓటరు జాబితాపై వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్షం నేతలు

అక్కినేని శతజయంతి మహోత్సవం

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, వంశీ ఇంటర్నేషనల్, వేగేశ్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి మహోత్సవాన్ని శుక్రవారం పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధి వేగేశ్న ఆశ్రమంలోని ఘంటసాల గుడిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష, సంస్కృతి, నటనతో పాటు సమాజసేవకు అక్కినేని నాగేశ్వరరావు తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. అన్నపూర్ణ స్టూడియోను నిర్మించి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తీసుకురావడంలో ఆయన మూలకారకుడు అన్నారు. ఈ సందర్భంగా అక్కినేని పాటకు పట్టాభిషేకం సంగీత కార్యక్రమంలో పాల్గొన్న గాయకులు ఇందునయన, లలితాశ్రీనివాస్, కామేశ్, రవికుమార్, వినయ్‌బాబులకు జ్ఞాపికలను అందజేశారు. వంశీ వేగేశ్న వ్యవస్థాపకుడు వంశీ రామరాజు మాట్లాడుతూ సంస్థతో అక్కినేనికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో వేగేశ్న ఫౌండేషన్ చైర్‌పర్సన్ శైలజసుంకరపల్లి, వ్యాఖ్యాత సుధామయి, ట్రస్టీ జయంతికుమార్, ఇందిర, జానకి, సంజీవరావు పాల్గొన్నారు.


గాయకులకు జ్ఞాపికలను అందజేస్తున్న దైవజ్ఞశర్మ తదితరులు

రేపు ఉప్పల్ భగాయత్‌లో శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

మన్సూరాబాద్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఆదివారం ఉప్పల్ భగాయత్‌లోని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనంలో నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ బ్రాహ్మణ మహోత్సవ కమిటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మహోత్సవంలో భాగంగా 22న ఉదయం 7గంటలకు గణపతి పూజ, అఖండ ప్రతిష్ఠ, కలశ స్థాపనతో ప్రారంభమవుతుందని, అనంతరం ధ్వజారోహణం, విశ్వకర్మ భగవానుడికి అభిషేకం, పల్లకి సేవ ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా విశ్వకర్మ కళాకారులచే రూపొందించిన హస్తకళా ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ మహోత్సవానికి రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి, కేంద్ర బీసీ కమిషన్ తల్లోజు ఆచారి, రాష్ట్ర కమిషన్ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, దాసోజు శ్రవణ్, ఉపేంద్రచారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం చైర్మన్ లాలుకోట వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి బొద్దుపల్లి సుందర్, తదితర ప్రముఖులు హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ కమిటీ చైర్మన్ బొద్దుపల్లి రవిప్రశాంత్, ఉపాధ్యక్షులు చొప్పదండి రామకృష్ణ, కోశాధికారి మహేశ్వరం సూర్యప్రకాశ్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి కూడా హాజరవుతారని, విశ్వబ్రాహ్మణ సమాజం అధిక సంఖ్యలో హాజరు కావాలని కమిటీ పిలుపునిచ్చింది.

సీఎం సహాయనిధికి విరాళం అందజేత

వనస్థలిపురం, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని లయోల విద్యాసంస్థలు, శ్రీ ఇందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ రంగినేని వెంకట్‌రావు అన్నారు. వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయనిధికి లయోల విద్యాసంస్థల చైర్మన్, శ్రీ హిందు గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ తరఫున పది లక్షల రూపాయల చెక్కును శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని మానవత్వంతో ఆదుకునేందుకు తమ వంతు సహాయం అందజేయడానికి ఎల్లప్పుడు ముందుంటామన్నారు. వరద బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.


సీఎం రేవంత్‌రెడ్డికి రూ. పది లక్షల చెక్కు, అందజేస్తున్న వెంకట్‌రావ్

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): నిరుపేద ఆర్య వైశ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. మేడిపల్లిలోని శ్రీనివాసకాలనీకి చెందిన ఎం.అనసూయకి అనారోగ్య సమస్య రావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆమెకు మంజూరైన రూ.21వేల చెక్కును శుక్రవారం నాగోల్ డివిజన్ పరిధిలోని ఆయన కార్యాలయంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అనసూయ కుమారుడు శ్రీనివాస్‌కు అందజేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఓయూ డాక్టరేట్


పరశురామ్

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పానుగంటి పరశురామ్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో ప్రొఫెసర్ గణేశ్ పర్యవేక్షణలో 'ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఐసీటీ) ఆన్ సెకండరీ ఎడ్యుకేషన్, ఏ సోషలాజికల్ స్టడీ ఆన్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ ప్రకటించినట్లు పరశురామ్ తెలిపారు. పరశురామ్‌కు డాక్టరేట్ లభించడం పట్ల తారామతిపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనకు అభినందనలు తెలిపారు.

మృతిచెందిన బీఎస్పీ కార్యకర్త కుటుంబానికి విరాళం

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బీఎస్పీ కార్యకర్త కుటుంబానికి ఆ పార్టీ ద్వారా రూ. 1 లక్షను విరాళంగా అందజేశారు. చండూరు మండలం పల్లెంలా గ్రామానికి చెందిన పోలే రామశంకర్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పార్టీ కార్యకర్తల ద్వారా సేకరించిన లక్ష రూపాయలను శుక్రవారం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, కార్యదర్శి ఐతరాజు చేతుల మీదుగా కార్యకర్త కుటుంబానికి అందజేసినట్లు ఆ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు గ్యార మల్లేష్ తెలిపారు. రామశంకర్ పిల్లల చదువు బాధ్యతను కూడా పార్టీ తీసుకుంటుందని తెలిపారు.

నగరంలో మూడు అంతర్జాతీయ ప్రదర్శనలు

26 నుంచి 28 వరకు హైటెక్స్ ప్రాంగణంలో..

హైదరాబాద్ సిటీ: అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో, ప్రోప్యాక్ ఎక్స్‌పో పేరుతో సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు నగరంలో మూడు అంతర్జాతీయ ప్రదర్శనలు జరగనున్నాయి. హైటెక్స్ ప్రాంగణంలో జరిగే ఈ ఎక్స్‌పోలలో 14 దేశాల నుంచి 500కు పైగా టెక్నాలజీ సప్లయర్‌లు పాల్గొంటారని మెస్సే మున్చెన్ ఇండియా సీఈవో భూపిందర్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఫార్మా, లేబొరేటరీ టెక్నాలజీ పరిశ్రమకు ఉపయుక్తంగా ఉం టుందన్నారు. అధునాతన సాంకేతిక పరిష్కారాలు, ఉన్నత-స్థాయి చర్చలకు కీలక వేదికగా నిలుస్తుందన్నారు. ఇండియన్ ఎనలిటికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ అసోసియేషన్(ఐఏఐఏ) ప్రెసిడెంట్ చంద్రహాస్ శెట్టి మాట్లాడుతూ అనలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పోతో ల్యాబ్ సాంకేతిక రంగాలను అభివృద్ధి చేయడంలో కీలకంగా కొనసాగుతోందన్నారు. ఇండియన్ ఫార్మా మెషినరీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హర్షిత్ షా మాట్లాడుతూ భారతదేశపు అతిపెద్ద ఫార్మామెషీన్ తయారీదారుల సంఘంగా, ఫార్మా కంపెనీలు, యంత్ర తయారీదారులకు మధ్య ఉన్న సవాళ్లు, భవిష్యత్తు పరిష్కారాలను చర్చించడానికి వేదికగా ప్రదర్శనలు నిలువనున్నాయని పేర్కొన్నారు.

ఉరేసుకుని బాలిక ఆత్మహత్య

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): హాస్టల్‌కు వెళ్లేందుకు ఇష్టంలేక, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాలిక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్ పరిధిలోని తారామతిపేట గ్రామానికి చెందిన బాలిక(16) నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. 15 రోజుల క్రితం హాస్టల్ నుంచి ఇంటికి వచ్చింది. తిరిగి కళాశాలకు వెళ్లలేదు. హాస్టల్‌కు వెళ్లేందుకు ఇష్టంలేక పోవడం, అనారోగ్య సమస్యలు బాధిస్తుండడంతో మనస్తాపానికి గురైన బాలిక గురువారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం


బుంశం సత్తయ్య

మన్సూరాబాద్, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తట్టిఅన్నారం మర్రిపల్లి గ్రామానికి చెందిన బుంశం సత్తయ్య(80) శుక్రవారం తెల్లవారు జామున ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాలేదు. దీంతో వృద్ధుడి కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వారిని, బంధువులను ఆరాతీయగా ఆచూకీ లభించలేదు. అతడి కుమారుడు బుంశం అరవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మధుసూదన్‌రెడ్డి

- వైస్ చైర్మన్‌గా భాస్కరాచారి
- 18 మంది డైరెక్టర్లతో పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు


చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి


వైస్ చైర్మన్ భాస్కరాచారి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 20 (ఆంధ్రజ్యోతి): గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ వ్యవసాయ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 18 మంది డైరెక్టర్లతో కలిపి నూతన కమిటీని ఏర్పాటు చేసింది. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన చిలుక మధుసూదన్ రెడ్డిని, వైస్ చైర్మన్‌గా గండిచెరువు గ్రామానికి చెందిన సీహెచ్ భాస్కరాచారిని నియమిస్తూ ఏపీసీ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ పరిధిలోని 5 నియోజకవర్గాలకు చెందిన పలువురిని డైరెక్టర్లుగా నియమించారు.

డైరెక్టర్లు వీరే...

దోమలపల్లి అంజయ్య, మేకం లక్ష్మి, చిన్నరెడ్డి రఘుపతిరెడ్డి, చుంచు నర్సింహ, చిలుకూరి మచ్చేంద్రరెడ్డి, మేగావత్ గణేష్, పి. జయపాల్‌రెడ్డి, కులపాటి నవరాజ్, బండి మధుసూదన్‌రావు, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, మహ్మద్ అబ్దుల్ ఇబ్రహీం, గిన్నం వెంకటేశ్వర్లు, హయత్‌నగర్ పీఏసీఎస్ చామ కృష్ణారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, జిల్లా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధారాంరెడ్డిని నియమించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ పరిధిలోని మరమ్మతు పనుల కారణంగా శనివారం 11కేవీ మలక్‌పేట గంజ్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 10నుంచి 11.30గంటల వరకు, జడ్జెస్ కాలనీ, సలీంనగర్ మిల్క్ బూత్ ఫీడర్ల పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు, ఆర్యసమాజ్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, అరుంధతీకాలనీ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు, సంతోష్‌నగర్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 1.30 నుంచి 2గంటల వరకు, గౌతంనగర్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు, పర్వత్ ఆస్పత్రి ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ హన్మంతరెడ్డి తెలిపారు.

సంతోష్‌నగర్ : టీఎస్ఎస్‌పీడీసీఎల్ సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని 11కేవీ భవ్యఆస్పత్రి, గంగాఆస్పత్రి, స్వాతి రెసిడెన్సీ, ఆంధ్రకేసరి, ఇందిరనగర్, సీరిస్, శివంహిల్స్, శారదనగర్, శివపురి, విజయపురి, బీరప్పటెంపుల్, హైకోర్ట్‌కాలనీ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో చెట్లు కొట్టివేత, నిర్వహణ పనుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని డీఈ తెలిపారు. 11కేవీ భవ్యఆస్పత్రి, గంగాఆస్పత్రి, స్వాతి రెసిడెన్సీ, ఆంధ్రకేసరి ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 11.30 గంటల వరకు, 11కేవీ ఇందిరనగర్, సీరిస్, ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, 11 కేవీ శివంహిల్స్, శారదనగర్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి 1గంటల వరకు, 11కేవీ శివపురి ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు, 11కేవీ విజయపురి, బీరప్పటెంపుల్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో 1.30గంటల నుంచి 3గంటల వరకు, 11కేవీ హైకోర్టుకాలనీ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో 3 గంటల నుంచి 4.30 గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **Sri M. Ravinder Reddy** and others have filed a suit for Declaration, Recovery of Possession and for Mandatory Injunction in O.S.No.921 of 2023 on the file of IIIrd Additional District Judge, R.R. District Courts at L.B.Nagar, in respect of Open Plot, in Sy No.57/1, consisting of Room admeasuring 2000.00 Sq yards situated at Mallikarjuna Nagar Kharmanghat Village, Saroornagar Revenue Mandal, R.R.District against G. Chenna Reddy and others with regard to the above mentioned land. The said G.Chenna Reddy and others have illegally grabbed and occupied my client's land and started construction. It is further submitted that my client has filed Interlocutory Application in I.A.No. 724 of 2023 in O.S.No. 921 of 2023 not to alienate pending disposal of the suit schedule property. After Detail enquiry the Hon'ble IIIrd Additional District Judge, R.R District Courts at L.B.Nagar, was pleased to grant Ad-Interim Injunction in IA.No. 724 of 2023 in OS No. 921 of 2023 by order dt.27-08-2024, pending disposal of the suit it is further informed to the General Public that (1) G.Chenna Reddy, (2) G.Lalithamma, (3) E.Venkateswaralu (4) E.Kavitha (5) M/s.Mahalakshmi Constructions, Rep by its Managing Partner M. Tirumala Reddy are trying to alienate the property belonging to my client under the guise of Sy Nos 73,74,76,77 & 78, and Sy No 53 & 54 to IIIrd parties by suppressing the fact of the prohibitory orders passed in IA.No 724 of 2023 in OS No 921 of 2023. The said order copy is already furnished to the SRO to make an entry in prohibitory list under section 22 of Registration Act.

2. As such the General Public are hereby informed not to enter into any kind of transaction with (1) G.Chenna Reddy, (2) G.Lalithamma, (3) E.Venkateswaralu (4) E.Kavitha (5) M/s.Mahalakshmi Constructions, Rep. by its Managing Partner M.Tirumala Reddy. As the said property exclusively belongs to my Client which was grabbed by G.Chenna Reddy and others, and by virtue of orders passed in I.A.No.724 of 2023 not to alienate against the above said persons. Inspite of this caution notice if any person ventures/ purchase of the said property they will be doing so at their own risk, peril, cost and consequences arising therefrom. The matter is subjudice and pending before the IIIrd Additional District Judge, R.R. District Courts at L.B.Nagar

M/s. S.R.SANJEEV KUMAR
K.PAVAN KUMAR
BADRA NANAVATH
ADVOCATES, Off: Flat No.104, 1st Floor, BRUNDAVAN, Prashanth Nagar, Beside Bharath Petrol Pump Lane, Moosarambagh, Hyderabad-500036.
Cell. No. 9848066188